# ముంబాయి ఘాతుకానికి నిరసనగా డల్లాస్‌లో ఐఎన్‌టి సభ



రెండు ప్రపంచ యుద్ధాలను నిరసించిన భారతదేశం, తమ జన్మహక్కు అయిన స్వరాజ్యాన్ని కూడా అహింస ద్వారానే సాధించుకున్న శాంతి కాముకులు అయిన భారతీయులు, విశ్వనీడంగా ఖ్యాతిగాంచిన మన ముంబాయి నగరం, ఇవేవీ కూడా ఉగ్రవాదానికి బలికాక తప్పలేదు.

నవంబర్ 26వ తేదీన ముంబాయి నగరంలో ఉగ్రవాదుల మెరుపు దాడిలో ఎంతో మంది అమాయక ప్రజలు తమ ప్రాణాలను కోల్పోయారు.. మరింకెంతో మంది గాయపడ్డారు.. యావత్ప్రపంచం అకారణంగా ముంబాయిలో జరిగిన ఈ ఘోరానికి నివ్వెరపోయింది.

ఈ నేపథ్యంలో నవంబర్ 28వ తేదీన డల్లాస్, రిచర్డ్‌సన్‌లో గల ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (ఐఎన్‌టి) కార్యాలయంలో ఇండియన్ అమెరికన్ కమ్యూనిటీకి చెందిన వందలాది మంది సభ్యులు చేరి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ సానుభూతిని ప్రకటించారు.

ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ (ఐఎఫ్‌సి) జనరల్ సెక్రెటరీ, మరియు ఐఎన్‌టి మాజీ ప్రెసిడెంట్ ప్రసాద్ తోటకూర గారు తమ సంతాప సందేశంలో దుండగులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి, బాంబులతో దాడి చేసి దాదాపు 150 మందికి పైగా ప్రాణాలు తీసారని, నాలుగువందల పైచిలుకు మంది గాయపడ్డారని తెలిపారు. భారతదేశ చరిత్రలో కనివినీ ఎరుగని ఉగ్రవాద చర్యగా దీన్ని అభివర్ణించారు.. ప్రపంచం మొత్తం ఈ ఘాతుక చర్యని ఖండించిందని అన్నారు.

వారు మృతులకూ, గాయపడిన వారి కుటుంబాలకు సభ తరపున ప్రగాఢమైన సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఉగ్రవాదులను తుద ముట్టించిన ఎన్.ఎస్.జి., పోలీసు, మిలట్రీ సిబ్బందిని, వారి ధైర్య సాహసాలను, దేశభక్తిని ఘనంగా పొగిడారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కఠినచర్యలు చేపట్టవలసిందిగా భారతప్రభుత్వాన్ని కోరారు.

ఉగ్రవాదులపై తీసుకున్న చర్యలు మిగతా వారికి గుణపాఠంగా ఉండాలని, భారతదేశపు గడ్డపై ఉగ్రవాదానికి తావులేదని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.

సభకు హాజరైన వారందరూ క్రొవ్వొత్తులను వెలిగించి శాంతి నినాదాలు చేస్తూ తమ

కార్యాలయం వద్ద గుమికూడారు. ఈ సందర్భంగా ఐఎన్‌టి ఏర్పాటు చేసిన కొవ్వొత్తులు చేబూని సంతాపం తెలిపే కార్యక్రమంలో, సర్వమత ప్రార్థనల్లో వారు పాల్గొన్నారు. బుధవారం నుంచి ముంబాయిలో తీవ్రవాదులు జరిపిన కాల్పులు, గ్రెనేడ్ పేలుళ్లలో 150 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా 400 మందికి పైగా ప్రజలు గాయపడ్డారని భారతీయ అమెరికా స్నేహమండలి ప్రధాన కార్యదర్శి, ఐఎన్‌టి మాజీ అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర తమ సందేశంలో తెలిపారు. భారత చరిత్రలో ఇది అత్యంత దారుణమైన తీవ్రవాద దాడిగా ఆయన పేర్కొన్నారు. ఈ మారణ హోమంతో యావత్ ప్రపంచం వణికిపోయిందని ప్రసాద్ తోటకూర తెలిపారు. ఈ దుర్ఘటనలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు భారతీయ అమెరికా సంతతి తరఫున ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు తీవ్రవాదులతో పోరాడుతున్న అత్యున్నత పోలీసుల ధైర్యసాహసాలను ప్రసాద్ తోటకూర ప్రశంసించారు. భారత భూమిపై వారు గెలవలేరని భారతదేశం వారితో యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉందని తీవ్రవాదలతో పాటు ఇతరులకు ఒక పాఠం చెప్పే ప్రక్రియలో తీవ్రవాదులను శిక్షించటంలో ఎలాంటి జాప్యం చేయవద్దని ఆయన భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టి అధ్యక్షుడు రాజేంద్ర వంకావల, ఐఎన్‌టి ఎన్నికైన అధ్యక్షుడు అక్రమ్ సయ్యాద్, ఐఎన్‌టి ధర్మకర్త షబ్నం మొద్‌గిల్ ప్రసంగించారు. పొరోస్ బల్సారా (జొరాస్ట్రియన్), మైక్ గౌస్ (జ్యూయిష్), అనంత్ జైన్ (జైనిజమ్), భరత్ భాయ్ దావే (హిందూ), ఇమామ్ యాసిన్ షేక్ (ముస్లిం), రాజు జార్జ్ (క్రైస్తవం), జ్ఞానీ జయేందర్ సింగ్ (సిక్కు), సునీల్ మియాని (చిన్మయా మిషన్), కళ (ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్), అమల్ ముఖర్జీ (బెంగాలీ సమాఖ్య) ల నేతృత్వంలో కొవ్వొత్తులు చేబూని సర్వమత ప్రార్థనలు జరిగాయి. స్వల్ప కాలంలో చెప్పినప్పటికీ ప్రార్థనా సమావేశానికి హాజరైన ఐఎన్‌టి మండలి సభ్యులు, వాలంటీర్లు, అన్ని మతాలకు చెందిన వారికి తన వందన సమర్పణ సందేశంలో ఐఎన్‌టి ధర్మకర్తల మండలి ఛైర్మన్ లస్ దస్వానీ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.



సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఐఎఎన్‌టి ప్రెసిడెట్ రాజేంద్ర వంకనాల, కాబోవు అధ్యక్షులు ఐఎఎన్‌టి అక్రంసయ్యాద్, ఐఎఎన్‌టి ట్రస్టీ షబనం ముద్గిల్ తదితరులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు జరిపించారు. పారశీకుల ప్రార్థనలను పోరోస్ బల్సారా, యూదుల ప్రార్థనలను మైక్ ఘోష్, జైన్ ప్రార్థనలను అనంతజైన్, హిందూ - భారతభాయి దవే, ముస్లిం ప్రార్థనలను ఇమాం యాసిన్ షేక్, చిన్మయ మఠం తరఫున సునీల్ మైనీ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ - కళా మరియు బంగాళీ సమాజం తరఫున అమల్ ముఖర్జీ ప్రార్థనలను నిర్వహించారు.

ఐఎఎన్‌టి బోర్డ్ ఆఫ్ ట్రస్టీ చైర్మన్ లాస్ దాస్వాని సభికులకు, నిర్వాహకులకు ధన్యవాదాలు సమర్పించారు.